# ప్రజాజ్యోతి



## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 25 | జులై | 2024 ◆ పేజీలు : 5


# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలని సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి



**భద్రాచలం, జూలై 24, ప్రజాజ్యోతి:**

ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపరుచుకొని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చక్కటి విద్య బోధన అందించాలని, సంబంధిత హెచ్ఎం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉపాధ్యాయుల సక్రమంగా విద్యాబోధన చేసేలా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని గిరి జన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాలల్లోని మిగతా 2 లో...



# విధుల పట్ల... నిర్లక్ష్యం వీడాలి...

**రోగులతో మర్యాదగా నడుచుకోవాలి**

**విధుల్లో ఉన్న వైద్యులు రోగుల సమస్యలను తెలుసుకోవాలి**

**ప్రభుత్వ వైద్యంపై మరింత నమ్మకం కలిగేలా వ్యవహరించాలి**

**వైద్యశాలలో మరమ్మతులు త్వరలో పూర్తి**

**పరికరాలు అవసరమైతే వెంటనే మంజూరు**

**సిబ్బంది అవసరమైతే త్వరలో భర్తీ**

**వైద్యశాలలో ప్రతి గది పరిశీలన**

**వైద్యులు, సిబ్బందికి సూచనలు, సలహాలు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:**

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హెచ్చరించారు. బుధవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు.వైద్యశాలలోని ప్రతి గదిని సందర్శించి వైద్యులు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య శాలకు వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని సూచించారు.ముఖ్యంగా విధుల్లో ఉన్న వైద్యులు రోగులను ఎప్పటికప్పుడు పరిశీలించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో మరమ్మద్దులను త్వరలోనే పూర్తి చేస్తామని, పరికరాలు అవసరమైతే వెంటనే మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా వైద్యశాలలో సిబ్బంది కొరత ఉంటే వాటిని సైతం త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రూఫ్ రిపేర్, ల్యాబ్, ఫార్మసీ, వార్డులలో మరమ్మత్తులు, ఎలక్ట్రికల్, బిల్డింగ్ రిపేర్లు చేయాల్సి ఉందని వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కోరం కనకయ్య తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వైద్యశాలలో ఒక్క నెలరోజుల్లో అన్ని సమస్యలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యశాలలో సిబ్బంది రోగులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసిందని,

మిగతా 2 లో...

# విద్యార్థులకు ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 24, ప్రజాజ్యోతి:**

ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ కళాశాలల విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వరదల సమయంలో లోతట్టు ప్రాంత ప్రజలను రెవెన్యూ సిబ్బంది అప్రమత్తం చేయాలని, అనంతరం పునరావాస కేంద్రానికి తరలించాల్సిన ప్రజలను గుర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉరుములు, మెరుపులు, వడగళ్ల వాన, కుంభవృష్టి, బలమైన గాలులు మరియు వరదల్లో చేయవలసిన మరియు చేయకూడని పనులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.వరదల సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా ఎలాంటి జాగ్రత్తగా తీసుకోవాలి అనే అంశాలను తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలో వివరించారు.యువతకు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి తగిన అవగాహన అవసరమని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులకు వరదల సమయంలో తీసుకోవలసిన చర్యలపై తగిన శిక్షణ కల్పిస్తామని తెలిపారు.

# విపత్కర సమయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి..



**సైబర్ నేరాల పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి..**

**నూతన చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి..**

**సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ..**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 24, ప్రజాజ్యోతి:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విపత్కర సమయాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.భారీవర్షాల కారణంగా ఇబ్బందులకు గురైన ప్రజలకు అండగా నిలిచిన తీరు ప్రశంసనీయమన్నారు.భవిష్యత్తులో కూడా ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా అక్కడకు చేరుకొని ప్రజలకు అండగా ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి దొంగతనం కేసుల్లో నేరస్తులను పట్టుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే

మిగతా 2 లో...

# విధుల పట్ల నిర్లక్ష్యం వీడాలి



(మొదటి పేజీ తరువాయి... )

ఇకనైనా వారి ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో వచ్చే వారికి కావాల్సిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. వైద్యశాల పరిసరాలలో శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. ముఖ్యంగా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు వహించాలని, వాటి వల్ల దోమల సంచారం పెరిగి జ్వరాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కోట రవికుమార్, వైద్యులు డా. హర్షవర్ధన్, డా. బన్సీ, డా. రామ్ నివాస్, వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, వైద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# విపత్కర సమయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి..



(మొదటి పేజీ తరువాయి... )

వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు మరియు సీఐలు,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలని సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి

(మొదటి పేజీ తరువాయి... )

పరిసరాలను, తరగతి గదులను, డార్మెటరీ, డైనింగ్ హాలు, పరిశీలించి విద్యార్థులతో సబ్జెక్టుకు సంబంధించిన అంశాలను వారి చేత అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున విషపూరితమైన క్రిమి, కీటకాలు పాములు, తేళ్లు సంచరించే అవకాశం ఉందని అందుకు విద్యార్థులు ఎవరిని బయటికి రాకుండా చూడాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత పాఠశాల సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలోని కిచెన్ షెడ్, ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనము అందించాలని అన్నారు. పిల్లలకు సరిపడా డైనింగ్ హాల్, డార్మెటరీ, కాంపౌండ్ వాల్ మంచి నీటి సంపు విడతలవారీగా నిర్మాణం చేపడతామని, ప్రస్తుతం విద్యార్థులకు తాజా కూరగాయలతో వంట చేసి పెట్టాలని మరియు వివిధ రకాల పండ్లను సమయానుకూలంగా అందించాలని హెచ్ఎం కి సూచించారు. అనంతరం పాఠశాలల్లోని స్టోర్ రూమ్, డార్మెటరీ మరియు ఆర్వో ప్లాంట్ విద్యార్థులు బసచేసే గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిపూట ప్రత్యేకించి చదువుకోవడానికి నియమించిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లలకు వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర చారి, డిఇ హరీష్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో ఆర్థిక అభివృద్ధి

**ఆయిల్ ఫామ్ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం**

**పామాయిల్ సాగు అంటే ఈ ప్రాంతమే గుర్తొస్తుంది**

**రూ.30 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో ఫ్యాక్టరీ నిర్మాణం..**

**జంగా రాఘవరెడ్డి.. ఆయిల్ ఫెడ్ చైర్మన్**



*అశ్వారావు పేట, జూలై 24, ప్రజాజ్యోతి:*

ఆయిల్ ఫామ్ సాల్తో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని, పామాయిల్ సాగు అంటే ఈ ప్రాంతమే గుర్తొస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆయిల్ ఫామ్ కు అడ్రస్ గా మారిందని ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని నారవారిగూడెంలో ఆయిల్ ఫెడ్ నర్సరీలో మొక్కలను పరిశీలించి, అశ్వారావుపేట, దమ్మపేట పామాయిల్ ఫ్యాక్టరీలను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ నిర్వహణ, మొక్కలపై రైతులకు అందుతున్న సబ్సిడీ తదితర వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ అన్ని వసతులతో కూడిన ఆయిల్ ప్రాసెసింగ్ వాడటం వల్ల రైతులకు మంచి ధర వస్తుందన్నారు. రూ.30 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఫ్యాక్టరీని రైతులకు అన్నివిధాలుగా ఉపయోగంగా ఉండేందుకు ఉత్తమమైన టెక్నాలజీతో నిర్మిస్తున్నామన్నారు. దేశానికి ఏడాదికి కోటి టన్నులు పామాయిల్ అవసరమని ప్రస్తుతానికి మూడు లక్షల అందుబాటులోకి వచ్చిందని, అవసరమైన ఆయిల్ మలేషియా, ఇండోనేషియా వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శులకు స్థాన చలనం



*ఆళ్ళపల్లి, జులై 24, ప్రజాజ్యోతి*

గత నాలుగు సంవత్సరాల పైబడి ఆళ్లపల్లి మండలంలోని వివిధ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ మండలం నుండి ఎం. రమేష్. జీవన్ కుమార్. ఎం ఈశ్వర్ వెంకటేష్. సతీష్ వివిధ మండలాలకు బదలి అయిన సందర్భంగా ఈరోజు వారిని రిలీవ్ చేయటం సందర్భంగా ఈరోజు సాయంత్రం ఆళ్ళపల్లి ఇంచార్జ్ ఎంపీడీఓ.బత్తిన శ్రీనివాసరావు వారిని విధుల నుండి రిలీవ్ చేసేరు.... వారు ఈ మండలానికి చేసిన సేవలు అమోఘమని . వారూ వెళ్లిన మండలంలో కూడా కష్టపడి విధులు నిర్వహించాలని కోరారు మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి కొండు మంజు భార్గవి. ఆళ్లపల్లి మండలంలో. గతంలో కరోనా సమయంలో మరియు భారీ వర్షాలు వరదలు సందర్భంగా ఇంకా ఎన్నో కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటూ . ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల అమలు పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎప్పటికీ మరువరానిదని . ఆళ్లపల్లి .ఎంపీపీ. మరియు జడ్పిటిసి సభ్యులు హనుమంతరావు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య వీరి సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్ నరేష్ పంచాయతీ కార్యదర్శులు అన్వేష్ నాగరాజు విజయ్ కుమార్ త్రివేణి జూనియర్ సహాయకులు నాగేశ్వరరావు కార్యాలయ సబార్డినేటర్ . ఎస్కే మునీర్ . దాసు తదితరులు పాల్గొన్నారు

## నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ మిలిషియా డిప్యూటీ కమాండర్ అరెస్ట్



*భద్రాచలం, జూలై 24, ప్రజాజ్యోతి;*

పోలీస్ వారు, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది తాలిపేరు లెఫ్ట్ కెనాల్ వద్ద సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా తప్పించుకొని పారిపోతున్న నిషేదిత మావోయిస్ట్ పార్టీ కి కొరియరు గా పనిచేస్తున్న వ్యక్తి ని పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగినది.అరెస్టు కాబడిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్ కారం సమ్మయ్య S/ దారయ్య వయస్సు: 35 yrs R/O గ్రామపంచాయతి, చర్ల మండల్ ఇతను గత 6 సం. ల నుండి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి కొరియారు గా పనిచేస్తున్నాడు. తన స్వంత గ్రామం అయిన చినగేళ్లురు ఛత్తీస్ఘడ్ రాష్ట్రం ఆదేవిదంగా తన భార్య గ్రామం అయిన యాపురం గ్రామానికి వెళ్ళివస్తు ఉండేవారు. ఈ క్రమంలో ఉడతమల్ల గ్రామానికి చెందిన పోడియం తిరుపతి పరిచయం ఏర్పడి అతని ద్వారా నిషేదిత మావోయిస్ట్ పార్టీ కి పరిచయం అయిన తర్వాత కొరియారు గా పని చేయడం ప్రారంబించారు. ఈ క్రమంలో వారం పది రోజుల క్రితం యాంపురం గ్రామానికి వెళ్ళినప్పుడు నిషేదిత మావోయిస్ట్ పార్టీ కి చెందిన ఉయికే కళ్ళు, Bn సప్లై టీం కమాండర్ కలిసి జులై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్ట్ పార్టీ వారోత్సవాలు ఉన్నందున కూబింగ్ వచ్చే పోలీస్ వారిని చంపాలనే ఉద్దేశం తో ఆదేవిదంగా ప్రభుత్వ ఆస్తులను ద్వంసం చేయాలనే ఉద్దేశం తో పేలుడు సామగ్రి ని తీసుకొని రమ్మనగా అట్టి పేలుడు సామగ్రి ని తీసుకొని వస్తుండగా ఈ పోలీస్ వారు అరెస్ట్ చేసినట్లు భద్రాచలం ఎ ఎస్ పి అంకిత్ కుమార్ వెల్లడించారు..

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్ ) జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద గల ఐత ఫంక్షన్ హాల్ నందు తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డిండిగల రాజేందర్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏకైక ఆశయంగా ప్రతి నిత్యం ప్రజాక్షేత్రంలో కదంతొక్కుతున్న కార్య దక్షుడు కేటీఆర్ అని అన్నారు. తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేగు చుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేకూర్చాలని కోరారు. ఆగమైపోతుందనుకున్న హైదరాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరుగని శ్రామికుడు కేటీఆర్ అని కొనియాడారు. ఐటీ మంత్రిగా కేటీఆర్ సేవలు ఎనలేనివని, వారి హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్, కౌన్సిలర్లు జెకె శ్రీను, తోట లలిత శారదా, కడకంచి పద్మ, సంద బిందు, చీమల సుజాత, వాంకుడోత్ తార, కో – ఆప్షన్ సభ్యుడు మసూద్ రబ్బ, జిల్లా నాయకులు లక్కినేని సురేందర్, నాయకులు సిలువేరి సత్యనారాయణ, దేవీలాల్ నాయక్, ఎర్రబెల్లి కృష్ణయ్య, పరుచూరి వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పీవీ కృష్ణారావు, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, నారపాక వసంతరావు, ఆదూరి రవి, చాంద్ పాషా, సన రాజేష్, సర్దార్, వంగ సునీల్, కడగంచి వీరస్వామి, శ్రీకాంత్, గడ్డి శ్రీను, గండమల్ల రామకృష్ణ, బి సత్యనారాయణ, జయరాం, కత్తి కాంతారావు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, గండ్రతి చంద్రావతి, నారాయణమ్మ, భవాని, మునిగంటి శివ, లలిత్ పాసి, నెమలి నిఖిల్, దేరంగుల కుమారస్వామి, పాలడుగు రాజశేఖర్, ఈదుల ముత్తయ్య, కుక్క రాము, ఇమ్రాన్, నీలం రాజశేఖర్, కొండ్రు రవికాంత్, చిన్నారి, ఇంతియాజ్, రామ్ లాల్ పాసి, అశ్వక్, బబ్లు, ఇమ్రాన్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, బోడ బాలు నాయక్, దేరంగుల పోశం, దాస్యం ప్రమోద్, యలమద్ది రవి, ఘాజి, పొడుగు సుగుణ, మూడు హనుమాన్, సురేష్, రమేష్, నరేష్, ప్రసాద్, కుమార్, ఉపేందర్, లస్కర్, పూదూరి లక్ష్మీనారాయణ, కమురుద్దీన్, రామ్ నాయక్, అజ్మీర్ నాగేందర్, శివకృష్ణ, భూక్య బాలకృష్ణ, కిరణ్ కుమార్, భూక్య లాలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఘన సన్మానం

**ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీలో దీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్తున్న వారిని బుధవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరి లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీలో పని చేసి సాధారణ బదిలీలలో భాగంగా ఇతర మున్సిపాలిటీలకు వెళ్లడం జరుగుతుందని, వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మున్సిపాలిటీ నందు దీర్ఘకాలం పని చేసిన జవాన్ అంజాద్, జూనియర్ అసిస్టెంట్ లు సిహెచ్. శ్రీనివాస్, రాజేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ శివకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, టిపిఓ సతీష్, నైట్ వాచ్ మెన్ నయీమ్, పాషాలు వేరే మున్సిపాలిటీలకు సాధారణ బదిలీలపై వెళ్లడం బాధకరమన్నారు. బదిలీపై వెళ్తున్న వారు మున్ముందు మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకు షావలి, డిఈ నవీన్, ఏఈ కుమార్ స్వామి, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, కౌన్సిలర్లు కటకం పద్మావతి, సయ్యద్ ఆజామ్, ఎలమందల




వీణ, తోట లలిత శారద, రేళ్ళ నాగలక్ష్మి, కడకంచి పద్మ, సంధ బిందు, అంకెపాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్, వాంకుడోత్ తార, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఒకే రోజు 12 కాన్పులు

### వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే పాయం, కలెక్టర్, డిసిహెచ్ఎస్



**మణుగూరు టౌన్, జులై 24, ప్రజాజ్యోతి:** మణుగూరు ఏరియా ఆసుపత్రి చరిత్రలో మొదటిసారిగా ఒకేరోజు 12 కాన్పులు జరగడం చోటుచేసుకుంది అందులో 07 ఆపరేషన్స్ చేయగా 05 సాధారణ కాన్పులు జరిగినాయి. 12 మంది పిల్లలలో 08 మంది మగ పిల్లల పుట్టగా 04 ఆడపిల్లలు పుట్టారు. తల్లి బిడ్డలు అందరు క్షేమంగా ఉన్నారు. వీరందరూ మణుగూరు చుట్టుప్రక్కల ప్రాంతాలైన శివలింగాపురం, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, పాల్వంచ, జానంపేట నుండి ఇక్కడకి కాన్పు కోసం వచ్చారు. ఆసుపత్రి లో కేవలం ఒక గైనకాలజిస్ట్ మరియు ఒక అనస్టటిస్ట్ మాత్రమే ఉన్నారు. వారి పర్యవేక్షణలో కాన్పులు నిర్వహించారు. ఈ కాన్పులు చేసిన వారిలో డాక్టర్ భవాని, డాక్టర్ కృష్ణప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, లలిత భాయ్, ఓటీ నర్సింగ్ ఆఫీసర్ బేబీ రాణి, కల్పన, లాల్ ఖాన్ లను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డిసిహెచ్ఎస్ రవి బాబు అభినందించారు. ఇలాగే భవిష్యత్తులో మంచి సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ఇప్పటి వరకు ఏరియా ఆసుపత్రిలో 519 ఆపరేషన్ ద్వారా, 697 సాధారణ కాన్పులు మొత్తం 1215 కాన్పులు జరిగాయని డా. సునీల్ మజ్నేకర్, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేసారు.

## రైతు రుణమాఫీ ఒక చారిత్రకం



**ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రైతు రుణమాఫీ ఒక చారిత్రకమని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ లు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని కామేపల్లి మండలంలో డిసిసిబి బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామేపల్లి మండల పరిధిలో 934 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయిందని, దీనిని గానూ రూ. 2. 43 కోట్ల రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని, గిట్టుబాటు ధర లేక రైతులు అప్పులతో సతమతమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసిసిబి బ్యాంకులో పాస్ పుస్తకాలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలను బలవంతంగా రికవరీ చేసిందని, కానీ మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ దేశంలోనే అతి గొప్ప రైతు కార్యక్రమంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రైతు పక్షపాతిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి నిలిచిపోతుందని స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్, డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మేనేజర్ రామస్వామి, సొసైటీ సీఈవో నాగయ్య, బ్యాంక్ సిబ్బంది, పుచ్చకాయల అప్పారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**టేకులపల్లి, జూలై 24, ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని బుధవారం ఇల్లందులో జరిగిన రక్తదాన శిబిరంలో మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, ఎంపీటీసీ భూక్యా బాలకృష్ణలు సైతం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు కిషన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బర్మావత్ శివకృష్ణ, భూక్యా లాలూ నాయక్, కుమ్మరి కిరణ్ కుమార్, జరుపుల లచ్చు నాయక్, బోడా ప్రసాద్ పాల్గొన్నారు.

## బస్ సర్వీస్ ప్రారంభించాలని వినతి

**టేకులపల్లి, జూలై 24, ప్రజాజ్యోతి:** మండలంలోని బోడు గ్రామం మీదుగా గుండాల సర్వీస్ ను ప్రారంభించాలని బుధవారం ఎన్డీ నేత ఎట్టి నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక మహిళలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బోడు మీదుగా గుండాల సర్వీస్ నడిపిస్తే గిరిజన మహిళలకు ఉచిత బస్సు పథకంతో లబ్ధి చేకురతుందని తెలిపారు. తమ ఊరి నుంచి పాఠశాల, కాలేజీలకు వెళ్లడానికి ఆటో ఛార్జీలకు రోజుకు రూ 80 అవుతుందన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామ ప్రజల ప్రమాదాలకు గురి కాకుండా ఎలా ఊరికి వెళ్లారు అలా తిరిగి వస్తారని నమ్మకంతో ఆర్టీసీ బస్సును బోడు, ఆర్సిపేట, పాతర్లగడ్డ, రామకృష్ణాపురం మీదుగా గుండాలకు వెళ్లే విధంగా బస్సు సర్వీసు ప్రారంభించాలని కోరారు.



# కాన్ఫరెన్స్ హాల్, ఓపెన్ జిమ్ ప్రారంభం





**కొత్తగూడెం, జూలై 24, ప్రజాజ్యోతి:**

జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాలును మరియు ఓపెన్ జిమ్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. బుధవారం హేమచంద్రాపురం లోని పోలీస్ఈ హెడ్ క్వార్టర్ లో ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. .జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది వివిధ సందర్భాలలో సమావేశమయ్యేందుకు వీలుగా కాన్ఫెరెన్స్ హాలును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు..జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగానికి చెందిన అధికారులు మరియు సిబ్బందికి వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం నిర్మాణంలో ఉన్న పోలీసు అధికారుల విశ్రాంత భవనాన్ని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్ మరియు సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, సత్యనారాయణ, నాగరాజు రెడ్డి, జితేందర్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు,పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## హోంగార్డు ఆఫీసర్ ను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 24, ప్రజాజ్యోతి:**

పాల్వంచ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన హోమ్ గార్డ్ ఆఫీసర్ ప్రతాప్ రెడ్డి బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో పని చేసి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో శేషజీవితాన్ని సంతోషకరంగా గడపాలని తెలిపారు. ప్రతి రోజు వ్యాయమం అలవాటు చేసుకుని తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోమ్గార్డ్స్ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్టు రైతుబాధితులను ఆదుకోవాలి

**కొత్తగూడెం, జూలై 24, ప్రజాజ్యోతి:**

అశ్వారావుపేట పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడి పంటలు, పంటపొలాలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం భద్రాద్రి జిల్లా కార్యదర్యదర్శి ముత్యాల విశ్వనాధం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘం ప్రతినిధి బృందం ఐడిఓసిలో సంబంధిత జిల్లా అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విశ్వనాధం మాట్లాడుతూ ప్రాజెక్టుకు గండి పడిన ఘటనలో 'సుమారు 16500 ఎకరాలమేర రైతులు తమ పంటలను నష్టపోయారని, భూముల్లో ఇసుక మేటలు వేయడంతో సాగుకు పనికిరాకుండా పోయాయన్నారు. ప్రాజెక్టుకు గండ పడటానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25000ల నష్టపరిహారం అందించాలని, ఇసుక మేటలు వేసిన భూములను ప్రభుత్వమే మేటలు తొలగించి రైతులకు అప్పగించాలని కోరారు. సమీప గుమ్మడపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన 55 కుటుంబాలు ఎండ్లతోపాటు సర్వస్వము కోల్పోయారని మైదాన ప్రాంతంలో పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురై పత్తి, వరి, వరి నార్లు నీటమునిజ రైతులకు నష్టం వాటిల్లిందని, తక్షణమే సర్వే నిర్వహించి పరిహారం అందించాలని కోరారు. ప్రతినిధు బృందంలో సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వీసం శెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పాషా తదితరులు వున్నారు.



## సీతారామ ప్రాజెక్టు జలాలు

## ఏజెన్సీ మండలాలకు ప్రాధాన్యం ఇవ్వాలి



**ఆళ్లపల్లి, జూలై24. ప్రజాజ్యోతి:**

సీతారామ ప్రాజెక్ట్ నీటిని ఏజెన్సీ మండలాలకు వర్తింపజేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, సీతారామ ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతి ఎకరాకు అందిస్తామన లక్ష్యంతో గత ముఖ్యమంత్రి టేకులపల్లి మండలం రోల్లపాడు చెరువును రిజర్వాయర్ కోసం శంకుస్థాపన చేసిన సందర్భంగా కెసిఆర్ హామీ ఇచ్చారు. కానీ మళ్ళీ ఇప్పుడు డివిజన్ చేసిన దాంట్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలం చుక్కనీరు వచ్చేనట్టు లేదని సీతారామ ప్రాజెక్టు నీటిని వర్తింపచేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బుధవారం తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి పలు డిమాండ్స్ పై డిప్యూటీ తాసిల్దార్ అనూష వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సురేష్ మాట్లాడుతూ... సీతారామ ప్రాజెక్టును పినపాక నియోజకవర్గం వర్తింపచేయాలని ప్రాజెక్టు డివిజన్ నిలుపుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పూనెం రంగన్న, బత్తిని సత్యం, శేఖర్, జిల్లా నాయకుడు లాజర్, మండల నాయకులు ఉప్పలయ్య, లక్ష్మణ్, మంగ, వీరభద్రం, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం

### -కేసు నమోదు చేసిన పోలీసులు

**ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:**



ఇల్లందు పట్టణంలోని సిఎస్ఐ చర్చి ప్రక్కన గల బీసీ హాస్టల్ లో ఉంటూ జవహర్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న బానోత్ తనీష్ అనే విద్యార్థి బుధవారం మధ్యాహ్నం అదృశమయ్యాడు. హాస్టల్ లో నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఒక విద్యార్థి లేడన్న విషయాన్ని వార్డెన్ రవికి తెలపడం జరిగింది. దీంతో సదర్ వార్డెన్ ఇల్లందు సీఐ భక్తుల సత్యనారాయణకు సమాచారం ఇవ్వడం జరిగింది. విద్యార్థి అదృశ్యమైన ఘటనపై వార్డెన్ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఆ విద్యార్థి ఆచూకీ కోసం మూడు టీమ్ లను నియమించినట్లు సీఐ తెలిపారు.

## సింగరేణిలో ఆర్థిక దోపిడీని అరికట్టాలి

**ఇల్లందు, జులై 24, ప్రజాజ్యోతి:**




బిఆర్ఎస్ బాటలో కాంగ్రెస్ సింగరేణిలో ఆర్థిక దోపిడీకి పాల్పడడం జరుగుతుందని ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ ఆరోపించారు. బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దోచుకున్న దానికి ఫలితంగా కార్మికులు బుద్ధి చెప్పారని, అదే బాటలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తూ సింగరేణిని ఆర్థికంగా దోచుకోవడానికి తెరలేపిందని ఆరోపించారు. సిఎస్ఆర్ నిధుల నుంచి ఐపీఎస్, ఐఎఎస్ చదులకోసం 400 మందికి సింగరేణి రూ. 4 కోట్లు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణి పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కోసం ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది కానీ దానికి భిన్నంగా సింగరేణి సొమ్ము దోచుకోవడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావల్సిన బకాయిలు చెల్లించకుండా జాప్యం చేస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తున్నామని విమర్శించారు. ఐఎఎస్, ఐపీఎస్ చదివేవారికి ఇవ్వడానికి రూ. 4 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర లేవా లేక సింగరేణి అధికారులు మెప్పు కోసం చేస్తున్నారా యూనియన్ నాయకులుగా ఎదిరించాల్సిన ఐఎన్టీయూసి నాయకులు దగ్గరుండి డబ్బులు అందించడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఫీట్ కార్యదర్శులు మహ్మద్ చాంద్ పాష, విజయ్ కుమార్, సూర్యప్రకాష్, విజయ్ కుమార్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంని సందర్శించిన ఐటిడిఏ పి ఓ





*భద్రాచలం, జూలై 24, ప్రజాజ్యోతి*

గిరిజన ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా వారి సాంప్రదాయానికి సంబంధించిన వస్తువులు సేకరించి మ్యూజియం గా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ప్రజలందరికీ తెలిసేలా మ్యూజియంను అభివృద్ధి లోకి తేవడానికి కృషి చేస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణం లోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలోని వస్తువులను తిలకించి గిరిజనుల ఆచార వ్యవహారాలకు సంబంధించిన వస్తువుల గురించి మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు చాలా కట్టుదిట్టంగా ఉంటాయని, ఆచార వ్యవహారాలకు సంబంధించిన ప్రతి వస్తువును జాగ్రత్తగా భద్రపరచుకొని నేటి తరానికే కాక రాబోయే తరాలకు వాటి యొక్క విలువ తెలియజేయడానికి ఈ మ్యూజియం చాలా ఉపయోగపడుతుందని, ఈ మ్యూజియం సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో రావడానికి విస్తృతంగా ప్రచారం చేయాలని, తప్పనిసరిగా మ్యూజియంను అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. అనంతరం మానుబోతుల చెరువు దగ్గర నిర్మాణం చేపడుతున్న డంపింగ్ గ్రామపంచాయతీ వర్కర్లు సేకరించే తడి చెత్త పొడి చెత్తను తరలించే డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్మాణము పనులు వేగంగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత ఈవోకు ఆదేశించారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని వార్డులలో ని తడి చెత్త పొడి చెత్త సేకరించే వర్కర్లతో ఆయన చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త పొడి చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలిస్తున్నామని అలాగే విరిగిపోయిన చెట్లు ఇతర పాత సామాన్లను స్మశాన వాటిక దగ్గర ఉన్న ఖాళీ ప్రదేశంలో తరలించి వాటిని తగలబెడుతున్నామని పిఓకు సిబ్బంది తెలిపారు. అనంతరం వారికి కొన్ని సూచనలు ఇస్తూ వర్షాకాలం నడుస్తున్నందున వార్డులలో మురుగు కాలువలలో చెత్త పేరుకుపోకుండా చూడాలని ఉదయం సాయంత్రం తప్పనిసరిగా తడి చెత్త పొడి చెత్త మరీ ఇతర చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్లకు తరలించాలని ఆయన అన్నారు. అనంతరం వైటిసిని సందర్శించి కస్టమర్ కేర్ రిలేషన్షిప్ శిక్షణ పొందుతున్న విద్యార్థినులతో మాట్లాడి ఇక్కడ అందిస్తున్న శిక్షణను క్రమశిక్షణగా నేర్చుకొని మీలోని నైపుణ్యాలను బహిర్గతం చేసుకొని భవిష్యత్తులో మీరు ఏం కావాలని కోరుకున్నారో సాధించేవరకు సాధన చేస్తూ ఉండాలని, అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. ముఖ్యంగా స్టేజ్ ఫియర్ అనేది మనసులో రావద్దని ఏదైనా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు ధైర్యంగా మాట్లాడాలని ఆయన విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, వైటిసి సెంటర్ ఇన్చార్జ దివ్య మరియు సపాయి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ సంస్కరణ సభను జయప్రదం చేయండి



*భద్రాచలం, జూలై 24, ప్రజాజ్యోతి;*

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సిపిఐ ఎంఎల్. మాస్ లైన్ పార్టీ. కేంద్ర రాష్ట్ర ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి జులై 16 నైట్ అకాల మరణం చెందాడు. ఆయన భారత విప్లవ ఉద్యమానికి ఎంతో కృషి చేశాడు. ఆయన మృతి బాధాకరమైనది ఆయనను స్మరించుకుంటూ జులై 28న ఖమ్మంలో సంస్కరణ సభను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుపుతున్నాము. ఇందులో భాగంగానే భద్రాచలం డివిజన్ నుండి పార్టీ సభ్యులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భద్రాచలంలోని పార్టీ కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు కల్పన, డివిజన్ నాయకులు సాయన్న, శివ ,మహేశ్వరి, కుమారి విజయమ్మ, షకీరా ,కృష్ణవేణి, ఫిర్దాస్ ,పోల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక



*భద్రాచలం, జూలై 24, ప్రజా జ్యోతి*

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత మాజీ మంత్రివర్యులు రాష్ట్ర యూత్ ఐకాన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు గారి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అగ్రగామిగా నిలవడంలో కేటీఆర్ గారు విశేష చేశారని కొనియాడారు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్. తుమ్మలపల్లి ధనేశ్వర రావు. కావూరి సీతామహాలక్ష్మీ. లంకపల్లి విశ్వనాధ్.ఐనాల రామకృష్ణ అంబటి కర్ర. కృష్ణమూరల దానియేలు ప్రదీప్. మాచర్ల రంజిత్. పితాని భాను ప్రసాద్.తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుక

*చర్ల, జూలై 24, ప్రజా జ్యోతి:*

చర్ల మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48వ జన్మదిన వేడుకను చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిన లంక రాజు, సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, చింతా నాగబాబు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రనీ అభివృద్ధి చేసిన కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఇసర వడ్ల రాము, ఎండి అజీజ్, కోరం నాగేంద్ర, పోడియం మురళి గొలుసుల మురళి, కాకి అనిల్, తోటమల్ల రవి, మేడబత్తిని గోవర్ధన్, కుప్పాల నిరంజన్, కుంభతిని రాము, తనికెళ్ల చంద్రశేఖర్, మైపా వెంకటేశ్వర్లు తోటమర్ల సందీప్, బ్రహ్మనాయుడు, సాయి, సృజన్ ,గణేష్, సోషల్ పార్టీ మీడియా ఇన్చార్జి పంజా రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కార్మికుల సమస్యలపై టీజీ జెన్కో టీజీ ట్రాన్స్కో సీఎండీకి (హెచ్ 142) యూనియన్ వినతి

*పాల్వంచ, జూలై 24, ప్రజాజ్యోతి :*



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142 ) రాష్ట్ర అధ్యక్షులు కేవీ రామారావు ఆధ్వర్యంలో బుధవారం టీజీ జెన్కో టీజీ ట్రాన్స్కో సిఎండి రోనాల్డ్ రోస్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించి విద్యుత్ కార్మికుల సమస్యల పైన వినతి పత్రం అందించారు. కేటీపీఎస్ లోని వైద్యశాలలో డిజిటల్ ఎక్స్రే విధానము ను రూపొందించాలని, అలాగే అధునాతమైన లాబరేటరీ ఆధునికరించాలని అలాగే ముగ్గురు వైద్యులను నియమించాలని కోరగా అతి త్వరలోనే సమస్యల పైన నిర్ణయం తీసుకుంటామని సిఎండి సానుకూలంగా వ్యవహరించాలని రామారావు తెలిపారు. కేటీపీఎస్ కాంప్లెక్స్ లోని కార్మికులకు నూతన నివాస గృహాలను నిర్మించాలని, కేటీపీఎస్ ఏడవ దశ , బి టి పి ఎస్ మణుగూరు లో పనిచేస్తున్న కార్మికులకు పిఎల్ఎఫ్ ఎలెన్సును ఇవ్వాలని కోరగా అతి త్వరలోనే కే టి పి ఎస్, బి టి ఎస్ బి టి పి ఎస్, విద్యుత్ కేంద్రాలను సందర్శించి సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి డి సత్యరాజ్ స్టీవెన్, కేటీపీఎస్ ఏడవదశ ప్రాంతీయ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు,కె పుల్లారావు, కె శ్రీధర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకం

### ఉపాధి కల్పన కోసం కొత్త పథకాలులవ

### ఏఐవైఎస్ మండల కార్యదర్శి చాంద్ పాషా

*జూలురుపాడు , జూలై 24, ప్రజాజ్యోతి*

2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన యూనియన్ బడ్జెట్ సామాన్య ప్రజలకు నిరాశ కలిగించిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జూలూరుపాడు మండల కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ మరియు విదేశీ సంస్థల కోసం కార్పొరేట్ పన్నులు భారీగా తగ్గించబడ్డాయని. అయితే, వ్యవసాయ ఉత్పత్తులకు ఎం.ఎస్.పి యొక్క చట్టపరమైన హామీ ఇప్పటికీ సుదూర కలగానే మిగిలిందని వాపోయారు. రక్షణ రంగానికి 4,54,773 కోట్లు కేటాయించగా, వ్యవసాయం మరియు విద్యా రంగానికి వరుసగా 1,51,851 కోట్లు మరియు 1,25,638 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే కొత్త ఉపాధి నైపుణ్య పథకం గురించిన వాగ్దానాలు ఇప్పటికే ఉన్న 'స్కిల్ ఇండియా' విఫలమైనట్లు చూపుతున్నాయన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల సృష్టి మోదీ హామీ ఇప్పటికీ అబద్ధాల మాటలు జుమ్లాగానే మిగిలిపోయిందని వారు ఆరోపించారు. ప్రభుత్వ రంగాలు మరియు పబ్లిక్ సెక్టార్ లలో దాదాపు 30 లక్షల ఖాళీలను భర్తీ చేయడం గురించి ప్రస్తావించలేదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో వరుస ప్రమాదాలు జరిగినా బడ్జెట్ లో రైల్వే భద్రత గురించి ప్రస్తావించలేదన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ యువత,విద్యార్థి వ్యతిరేకం, ప్రజావ్యతిరేకమైనది మరియు కేవలం భాజపా కార్పొరేట్ మాస్టర్లకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు.

